క్లుప్తంగా

40 శాతం రాయితీపై శనగ విత్తనాలు



వరికుంటపాడు: ప్రభుత్వం 40 శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తోందని ఏఓ రవికుమార్ తెలిపారు. విరువూరు ఆర్బీకేలో శనగ విత్తనాలకు రైతుల రిజిస్ట్రేషన్‌ను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ప్రభుత్వం 20 శాతం రాయితీపై శనగ విత్తనాలు సరఫరా చేస్తుండగా, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా 40 శాతం రాయితీపై అందజేస్తోందని తెలిపారు. జేజీ–11, కేఏకే–2 రకాల శనగ విత్తనాలు అవసరమైన రైతులు ఆర్బీకేల్లోని వీఏఏల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వీఏఏ శారద పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ఉదయగిరి: గండిపాళేనికి చెందిన సూరిపోగు గురవయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా జీఎంకే ట్రస్ట్ అధినేత, వైస్ఎంపీపీ గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి తన ప్రతినిధుల ద్వారా రూ.5 వేలు సాయాన్ని గురువారం అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు, గ్రామస్తులు వెంకటేశ్వర్లు,మహేష్, గఫూర్, దేవదానం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ప్రధాని ప్రశంసలు

సోమశిల: అనంతసాగరం మండలం చిలకలమర్రి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. విద్యార్థుల్లో పరీక్షలపై భయం, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రధాని మోదీ ఈ ఏడాది జనవరి 27న పరీక్షాపే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని విద్యార్థులు వీక్షించే ఏర్పాటు చేసిన చంద్రశేఖరరెడ్డి తన ఆలోచనలను ప్రధానితో పంచుకున్నారు. దీంతో ప్రధాన మంత్రి కార్యాలయం నరేంద్రమోదీ సంతకంతో కూడిన అభినందన పత్రాన్ని పంపినట్లు ఆయన తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఉదయగిరి: బిజ్జంపల్లిలో ఉదయగిరి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ మనోజ్‌కుమార్ బ్యాంకు పథకాలపై అవగాహన కల్పించారు. వ్యాపార, గృహ, పొదుపు, విద్య రుణాలు తక్కువ వడ్డీకే అందిస్తున్నామని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ఫీల్డ్‌ఆఫీసర్ శ్రీనివాసులు, బ్యాంకుమిత్ర నాయబ్‌రసూల్, కోఆర్డినేటర్ అన్వర్‌బాషా పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

సంగం: మండలంలోని సిద్దీపురం వద్ద గురువారం నెల్లూరు–ముంబాయి జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న బైక్‌ను వెనుకగా కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడగా అదే కారులో నెల్లూరుకు తరలించారు. క్షతగాత్రుడి వివరాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై సంగం పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

చిన్నారులకు ఆర్థిక సాయం

సోమశిల: తల్లిదండ్రులను కోల్పోయిన అనంతసాగరం మండలం మినగల్లు ఎస్సీ కాలనీకి చెందిన చిన్నారులకు గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మూరంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి గురు వారం రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎస్సీ కాలనీకి చెందిన సూరిపోగు వెంకటేష్, వెంకటరత్నమ్మ దంపతులు ఇటీవల ఆత్మహత్యకు పాల్పడగా, వారి సంతానం రెండున్నరేళ్ల అనుశ్రీ, ఏడాది వయసున్న వర్ధన్ అనాథలు అయ్యారు. ప్రస్తుతం నాయనమ్మ సూరిపోగు ఆదిలక్ష్మి వద్ద ఉన్న చిన్నారులకు చేయూతనందించాలని భావించిన విష్ణువర్ధన్ రెడ్డి తన సహచర ఉద్యోగులు, స్నేహితుల వద్ద నుంచి రూ.50వేలు సేకరించి పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. మినగల్లులో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, సర్పంచ్ పెంచలయ్య, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, పంచాయతీ కార్యదర్శి మనోహర్ చేతుల మీదుగా చిన్నారుల నాన్నమ్మకు బాండ్ అందజేశారు.

శ్రీవారికి గొడుగుల సమర్పణ



కావలి: పట్టణంలోని బృందావనంకాలనీలోని వెంకటేశ్వరస్వామి గరుడ సేవకు కావలి విశ్వబ్రాహ్మణ సేవా సంఘం వారు గొడుగుల సమర్పణ కార్యక్రమాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పుత్తూరు సుధాచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు మేళతాళాల నడుమ ఊరేగింపుగా గొడుగులను తీసుకెళ్లి అందజేశారు. బృందావనానికి చేరుకున్న గొడుగులకు బృందావనం కాలనీ అధ్యక్షుడు శ్రీరాం మాల్యాద్రి స్వాగతం పలుకగా వేద పండితులు పూజలు చేసి శ్రీవారికి గొడుగులు సమర్పించారు.

జగన్‌తోనే పేదల జీవన ప్రమాణాలు మెరుగు

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



కావలి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు అవసరమైన నిజమైన సంక్షేమ పాలన కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన పట్టణంలోని తన నివాసంలో రూరల్ మండల నాయకులతో సమావేశమయ్యారు. 'ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలనే' కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలనే' కార్యక్రమాన్ని వచ్చే నెలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు లక్ష్యాలను సీఎం వైఎస్ జగన్ నిర్దేశించారని తెలిపారు. అందులో మొదటిది 'వై నాట్ 175' అన్న నినాదాన్ని నిజం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రెండోది ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలనే నినాదంతో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్‌సీపీ భారీ విజయాన్ని సాధిస్తుందని అన్ని మీడియా సర్వేలు స్పష్టంగా చెబుతున్నాయని ఎమ్మెల్యే గుర్తుచేశారు. టీడీపీ పతనం ఖాయమని తేల్చి చెబుతున్నాయన్నారు. రాజకీయ విలువల్లేని పవన్ కళ్యాణ్‌కు కనీసం ఒక్క సీటు కూడా రాదని సర్వేలు చెబుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని, సర్వేలు చెప్పిన అంశాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిగణనలోకి తీసుకుని ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. నెల్లూరు ఎంపీగా పోటీ చేయబోతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం

సంగం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక తుంగా దయాకర్‌రెడ్డి కల్యాణ మండపంలో ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల సీనియర్ నాయకుడు కంటాబత్తిన రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో పల్లె నిద్రతో పాటు ప్రజలతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు పులగం శంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముడి మల్లికార్జునరెడ్డి, నాయకులు రావుల ప్రసాద్‌గౌడ్, గుండాల బాలచంద్రారెడ్డి, శంకరయ్య, ఫణి, ప్రసాద్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దేవసహాయం, మదన్‌మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సంగంలో మాట్లాడుతున్న కంటాబత్తిన



ఏఎస్‌పేట: మాట్లాడుతున్న గురుమోహన్

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

అనుమసముద్రంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని వైఎస్సార్సీపీ నియోజకవర్గ పరిశీలకుడు సింగసాని గురుమోహన్ పేర్కొన్నారు. ఏఎస్‌పేటలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ పీ రాజేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి, రాజవోలు సొసైటీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నదే

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- జగనన్న చేదోడు కింద 2019 మందికి లబ్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: ప్రజాసంకల్ప పాదయాత్రతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగనన్నకు చేదోడు పథకం నాల్గో విడత కింద దర్జీలు, రజకులు, నాయీ బ్రాహ్మణుల ఖాతాల్లో రూ.10వేలు నగదు జమను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న చేదోడు కింద ఆత్మకూరు నియోజకవర్గంలోని 2019 మంది లబ్ధిదారులకు రూ.2.02 కోట్ల మేర లబ్ధి చేకూరనుందని వివరించారు. జిల్లాలో జగనన్న చేదోడు పథకం మొదటి విడతలో 16,563, రెండో విడతలో16,014, మూడో విడతలో 18,522 మందికి ఆర్థిక సాయం అందిందన్నారు. ప్రస్తుతం నాల్గో విడతలో 18,090 మందికి ఆర్థిక సాయం అందనుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 603 మంది రజకులు, 153 మంది నాయీబ్రాహ్మణులు, 12 63 మంది దర్జీలకు ఆర్థిక సాయం అందునుందని తెలిపారు. జగనన్న చేదోడుతో రజకులు, నాయీబ్రాహ్మణులు, దర్జీల ఆర్థిక పరిస్థితి మెరుగైందన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

దేశభక్తుల స్ఫూర్తితో ముందుకు సాగాలి



విశ్రాంత సైనికాధికారులకు సత్కారం

ఆత్మకూరు రూరల్: ప్రతిఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని, దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాల రిచ్చిన సమరయోధులు, సాయుధవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నా భూమి–నా దేశం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధులు, కేంద్ర, రాష్ట్ర సాయుధ దళాల అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత సైనికాధికారులు నాగేశ్వరరావు, బుజ్జయ్య, పెంచలయ్య, బ్రహ్మాచారి, నారాయణరెడ్డి, నరసింహారావు, చిన్నయ్య, లావణ్య, రమేష్, సయ్యద్ సుభానీ, తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బోయలచిరివెళ్ల ప్రభుత్వ పాఠశాల, ప్రగతి పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. అనంతరం దేశభక్తి నినాదాలు చేస్తూ అమృత కలశాలతో జాతీయ జెండాలు చేతబూని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి, తహసీల్దార్ జగదీష్ బాబు,ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ ఎంఈఓ నజీర్ బాషా, ఏపీఓ శిరీషారెడ్డి, ఏపీఎం వెంకాయమ్మ, ఈఓఆర్డీ ఉషారాణి, ఏఓ శ్రీనివాసులు, స్రెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీహరి, ఆర్డీపీఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పెంచల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మరోసారి విజయం సాధించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని తిమ్మసముద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. తొలుత గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 2014 ఎన్నికల్లో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకునే ఆయన అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మిగిలిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు లేక టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. తొలుత రాజగోపాల్ రెడ్డికి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సర్పంచ్ రావి ప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

వైఎస్సార్‌సీపీలో 42 కుటుంబాల చేరిక

తిమ్మసముద్రంలో టీడీపీకి చెందిన 42 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. సర్పంచ్ రావి ప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో సుమారు 125 మంది వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలకు చెందిన వారు వైఎస్సార్‌సీపీలో చేరుతుండడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కావలి ఆర్డీఓ శీనానాయక్, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు , ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, సొసైటీ డైరెక్టర్లు ఇస్కా మదన్ మోహన్‌రెడ్డి, వైస్ఎంపీపీలు ధనమ్మ, గొట్టిపాటి ప్రసాద్, నాయకులు గుర్రం ధనుష్, కోర్శిపాటి రామిరెడ్డి, సురె వెంకటశేషారెడ్డి, లేటి సుధీర్ పాల్గొన్నారు.

పరామర్శ

గోపన్నపాళెం సర్పంచ్ గందు వెంకారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు గందు కృష్ణారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. అలాగే అన్నవరం ఎంపీటీసీ కోర్శిపాటి మాధవరెడ్డి కుమారుడు బెంగళూరులోని అపార్ట్‌మెంట్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కేశవరం పంచాయతీలో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ మేకపాటి దీప్తి

ఆత్మకూరు: దసరా సెలవులను పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అంబేడ్కర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో కళాశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఆత్మకూరు సీఐ జీ వేణు, ప్రముఖ గైనకాలజిస్ట్ మేకపాటి దీప్తి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం మంచి సంప్రదాయమన్నారు. యువకులు తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా క్రీడల్లో పాల్గొని ప్రావీణ్యం చూపాలన్నారు. అనంతరం డాక్టర్ దీప్తి క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా విజేతలకు రూ.20,116, రన్నర్స్‌కు రూ.15,116 చొప్పున నగదు బహుమతితో పాటు షీల్డ్‌లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, సీపీఎం నాయకులు డేవిడ్‌రాజు, నందా శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ ఒంటేరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ

ఆత్మకూరు: పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటర్‌లోని ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు చెందిన స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసి నిర్మాణం చేపడుతుండగా మున్సిపల్ కమిషనర్ బీ నాగేశ్వరరావు తన సిబ్బందిని పంపి గురువారం అడ్డుకున్నారు.. పట్టణంలోని సోమశిల రోడ్డు కార్నర్ ప్రాంతంలో ఇరిగేషన్ కాలువ ఒడ్డునే ఉన్న విలువైన స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి గది నిర్మిస్తుండగా స్థానికులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మున్సిపల్, సచివాలయ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపి నిర్మాణ పనులను నిలిపివేయించారు.

వరి సాగుపై శిక్షణ

సోమశిల: జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో అనంతసాగరం మండలంలోని వరికుంటపాడు, పడమటికంభంపాడు, సోమశిల రైతు భరోసా కేంద్రాల్లో వరి సాగుపై గురువారం రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. రాబోయే సీజన్‌లో వరిపైరు సాగు చేసే రైతులు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం అనంతరం నార్లు పోసుకోవాలని సూచించారు. వరిలో విత్తనశుద్ధి, కలుపు, ఎరువులు, నీటి యాజమాన్యాలపై అవగాహన కల్పించారు. ఏడీఏ లక్ష్మీమాధవి, అనంతసాగరం ఏఓ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'



దుత్తలూరు: వైద్యుడిని సన్మానిస్తున్న మేకపాటి



ఏఎస్‌పేట: ఐసీడీ స్టాళ్లను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



ఉదయగిరి: ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు



సీతారామపురం: ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న ఎంపీపీ పద్మావతి

దుత్తలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్యసేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం దిగ్విజయంగా వైద్యసేవలందిస్తున్న వైద్యులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా నిపుణులైన వైద్యులు రోగులకు అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, సొసైటీ అధ్యక్షులు తుమ్మల వెంగయ్యచౌదరి, మండ్ల శ్రీనివాసులు, సర్పంచ్‌లు యనమల సుబ్బమ్మ, తిప్పిరిబోయిన వెంగయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మౌలాలి, నాయకులు కొండారెడ్డి, చుండి వెంకటరెడ్డి, నాగార్జున, రంగయ్యనాయుడు, వనిపెంట మధు, చుండి వెంకటేశ్వర్లు, కండ్లగుంట రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: మండలంలోని కొండమీద కొండూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్‌పేట పీహెచ్‌సీ వైద్యురాలు మంజులమ్మ రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్‌రెడ్డి, నాయకులు సర్పంచ్ వనిపెంట రంగారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనివాసుల రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు రియాజ్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం–1 పరిధిలోని ప్రజలకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు సుభాని, వైస్ఎంపీపీ మట్ల శాంతి, ఈఓపీఆర్డీ మల్లికార్జున, వైద్యాధికారిణి శిలకల్పన, పంచాయతీ ఈఓ నరసయ్య, హెచ్ఎం బాలకేశవులు, నాయకులు మట్ల లక్ష్మయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం: మండలంలోని బాలాయపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి మాట్లాడుతూ పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, వైస్ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి, ఈఓపీఆర్డీ భార్గవి, సర్పంచ్ కల్లూరు వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ కర్రా ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

కావలి: మండలంలోని సిరిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొని వైద్యసేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, ఎంపీపీ కొండమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు గంగనగారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరం మండలం మినగల్లు ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీఓ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లరాజుపాళెం, మినగల్లు, వెంకటరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 356 మందికి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ పాల్గొని ఆరోగ్యసురక్ష కిట్లు అందజేశారు. సర్పంచ్ బిల్లుపాటి పెంచలయ్య, ఎంపీటీసీ పాణెం శ్రీనివాసులు, పరిశీలకులు గడ్డం శ్రీనివాసులరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కేతా రామకృష్ణారెడ్డి, నాయకులు, వైద్యులు శ్రీకాంత్‌రెడ్డి, నరేంద్ర పాల్గొన్నారు.

వరికుంటపాడు: మండలంలోని తూర్పురొంపిదొడ్లలో ఎంపీడీవో చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పురొంపిదొడ్ల గ్రామసచివాలయం పరిధిలోని ప్రజలకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, డైరెక్టర్ జక్కం శ్రీనివాసులరెడ్డి, నాయకులు ఎం శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్, మాజీ డైరెక్టర్ దాసరి ఎర్రా ఓబయ్య, సర్పంచ్‌లు నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, ఖస్త ప్రతాప్‌రెడ్డి, మౌలాలి, మండల కోఆప్షన్ సభ్యుడు జిలానీబాషా తదితరులు పాల్గొన్నారు.



కావలి: రక్త పరీక్షలు చేయించుకుంటన్న ఎమ్మెల్యే రామిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి



వరికుంటపాడు: మందుల కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు,నాయకులు

బాల్య వివాహాలతో అనర్థం



ఆత్మకూరు: బాల్య వివాహాలతో అనేక అనర్థాలు సంభవిస్తాయని, వాటిపై పూర్తి అవగాహన కలిగి అరికడదామని మెప్మా సీఓ మాధవి అన్నారు. బాల్య వివాహాలు అరికడదాం–నేడు శ్రీకారం చుడదాం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఏసీఎస్ఆర్ కాలనీలోని మహిళలకు మెప్మా ఆధ్వర్యంలో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలతో బాలికలు అనారోగ్యం పాలవడంతో పాటు ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. మనస్పర్థలతో కాపురాలు విచ్ఛిన్నం అవుతాయన్నారు. బాల్య వివాహాలను ఎవరూ ప్రోత్సహించరాదన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం మహిళలతో బాల్య వివాహాలకు సహకరించబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఆర్పీలు సునంద, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ వన్ మిలియన్ వలంటీర్స్ నమోదు

కావలి: రెడ్‌క్రాస్ ద్వారా సమాజ సేవలో పాలుపంచుకోవాలనుకునే వారు వలంటీర్లుగా నమోదు చేసుకోవాలని రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు డీ రవిప్రకాష్ కోరారు. గురువారం డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన రెడ్‌క్రాస్ వన్ మిలియన్ వలంటీర్స్ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచనల మేరకు రాష్ట్ర రెడ్‌క్రాస్ చైర్మన్ ఏ శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అశ్వనీకుమార్ పది లక్షల మంది వలంటీర్ల నమోదు కార్యక్రమం చేపట్టారన్నారు. రెడ్‌క్రాస్ వలంటీర్‌గా చేరాలనుకునే వారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీ రెడ్‌క్రాస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందులో నమోదు చేసుకోవాలని సూచించారు. కళాశాల కరెస్పాండెంట్, జిల్లా రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, కళాశాల పరిపాలనాధికారి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.